విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 11, ఆగస్టు 2024

వక్ఫ్ సవరణ బిల్లును టీడీపీ, జనసేన పార్టీలు వ్యతిరేకించాలి

▸ సీపీఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్

విశాలాంధ్ర, ఉరవకొండ: రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూ సమాజాన్ని విచ్ఛిన్నం చేసే రివేజు వక్ఫ్ చట్టం 1995సవరణ బిల్లును బీజేపీ పార్లమెంటు సమావేశాల్లో కేంద్ర మైనార్టీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ లోక్‌సభలో ప్రవేశపెట్టారని, దీనిని ఎన్డీఏ భాగస్వామి పక్ష పార్టీలైన టీడీపీ, జనసేన పార్టీలు వ్యతిరేకించాలని సీపీఐ పార్టీ అనంతపురం జిల్లా కార్యదర్శి సి.జాఫర్ అన్నారు. శనివారం స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సవరణ బిల్లును ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకించడం జరిగిందని ఇది మత స్వేచ్ఛకు విరుద్ధమని ప్రతిపక్షాలు ముక్తకంఠంతో ధ్వజమెత్తాయన్నారు. మైనార్టీలకు తమ ఆస్తులను నిర్వహించుకునేందుకు రాజ్యాంగంలోని 30 వ అధికరణ వీలు కల్పిస్తుంది. ఈ బిల్లు 14, 15, 35వ అధికరణలను ఉల్లంఘిస్తున్నది. ఈ బిల్లుకి ఇప్పుడు పెట్టిన పేరు యూనిఫైడ్, వక్ఫ్ మేనేజ్మెంట్, అంటే ఎం పవర్ మెంట్, ఎఫిషియన్సీ, డెవలప్‌మెంట్ యాక్ట్ 1995 ఈ రకంగా మార్పు చేశారు. తెలుగులో దీనర్థం సాధికారత, సామర్థ్యం, అభివృద్ధి ఇదివరకు బిజెపి ప్రభుత్వం మంద బలంతో తీర్మానాలను బిల్లులను ఏకపక్షంగా పాస్ చేసుకునేవారని మూడో సారి ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత బలమైన ప్రతిపక్షం ఉండడం వల్ల ముక్తకంఠంతో ఆందోళన చేసిన తరువాత ఈ సవరణ బిల్లును జాయింట్ పార్లమెంటరీ కమిటీకి సిఫారసు చేయడం జరిగిందన్నారు. ఎన్డీఏ కూటమి లోని భాగస్వామ్య పార్టీలు వక్ఫ్ భూములను కాపాడే పద్ధతుల్లో ఉండాలని పేర్కొన్నారు. ఉరవకొండ నియోజకవర్గంలో గుంతకల్ బ్రాంచ్ కెనాల్ క్రింద హంద్రీ నీవా కాలువ కింద అధికారికంగా లక్ష ఎకరాల్లో మిరప, మొక్కజొన్న పంటలు పండిస్తున్నారని వీరికి హంద్రీ నీవా నుండి గుంతకల్ బ్రాంచ్ కెనాల్ కు అధికారికంగా నీటి కేటాయింపులు జరగాలని అనేక సందర్భాల్లో రైతులు,రాజకీయ పార్టీలు ఆందోళన చేశారని ప్రస్తుత పాలకులు రైతులకు న్యాయం చేసే విధంగా చూడాలన్నారు. ఉరవకొండ మండలం ఆమిద్యాల వద్ద కుడేరు మండలం ఉదిరిపుకొండ వద్ద ఉన్న మైక్రో డ్రిప్ ఇరిగేషన్ సామాగ్రి తుప్పు పట్టిపోతున్నదని వాటిని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి బిందు తుంపర సేద్యం రైతులకు అందుబాటులో తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో ఉరవకొండ తాలూకా ఇంచార్జ్ కేశవరెడ్డి, తాలూకా పార్టీ కార్యదర్శి మల్లికార్జున, మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు పార్వతీ ప్రసాద్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎంబి చెన్నారాయుడు, మల్లేష్ కమిటీ సభ్యులు మునాఫ్, తాలూకా కార్యవర్గ సభ్యులు వజ్రకరూరు సుల్తాన్, ముట్టాల శ్రీరాములు, మంచినీళ్ల ప్రసాద్, వన్నూరు స్వామి, మలరాయుడు, అరుణ్ షరీఫ్, రాజారెడ్డి, సిద్దేశ్వర, తిమ్మరాజు మల్లేష్ పాల్గొన్నారు.

మత్తు పదార్థాలు, బెట్టింగ్ కల్తీలు అరికట్టాలి

వర్క్‌షాప్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి : ఏఐవైఎఫ్

విశాలాంధ్ర, రాయదుర్గం టౌన్ : రాష్ట్రంలో మత్తు పదార్థాలు, బెట్టింగ్ యాప్‌లు, కల్తీ ఆహార పదార్థాలు, మెడికల్ ప్రైవేట్ కార్పొరేట్ ఆసుపత్రి దోపిడీలను అరికట్టాలని శని వారం ఏఐవైఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కొత్రేష్ ఆధ్వర్యంలో నాయ కులు ఏపీ ఎన్జీవో కార్యాలయంలో కరపత్రాలు విడుదల చేశారు మన దేశ భవిష్యత్తు తీర్చిదిద్దడంలో యువత పాత్ర ప్రధానమైనది అన్నారు. యువతలో ప్రగతి శీల, అభ్యుదయ భావాలను, దేశభక్తి, ప్రజాస్వామ్య ఆలోచనలను, నైతిక విలువలను మానవత్వాన్ని, మేల్కొల్పడానికి అఖిలభారత యువజన సమైక్య రాష్ట్రస్థాయి వర్క్ షాప్ నిర్వహించడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో ఎక్కడ చూసిన కల్తీ ఆహారాలతో, కల్తీ మందులతో ప్రజలు రోగాలబారిన పడుతున్నారన్నారు. ప్రభుత్వం కల్తీ మాఫియాను అరికట్టడంలో పూర్తిగా బాధ్యత తీసుకొని ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు. కల్తీ ఆహార పదార్థాలను నిరోధించి ప్రజా ఆరోగ్యాన్ని కాపాడాలని కోరారు. ప్రజల ఆరోగ్యంతో వ్యాపారం చేస్తూ జలగల్లా పట్టిపీడిస్తున్న కొన్ని ప్రైవేటు కార్పొరేట్ ఆసుపత్రులు, ల్యాబ్ యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో నూతన పరిశ్రమల స్థాపన కోసం ప్రభుత్వం రూపకల్పన చేయాలని కోరారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న 2 లక్షల 35,000 ఉద్యోగాలను పూర్తిగా భర్తీ చేయాలని రాష్ట్ర ప్రభు త్వానికి తెలియజేస్తున్నామన్నారు. సమాజంలో అశ్లీల, గంజాయి ,మత్తుపదార్థాల వినియోగం పెరిగి మహిళలు, చిన్నారులపై జరుగుతున్న అత్యాచారాలకు వ్యతిరేకంగా పోరా టాలు చైతన్య కార్యక్రమాలు అవగా హన సదస్సులు కల్పించే దిశగా ఈ వర్క్‌షాప్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. ఈ నేపథ్యంలో సెప్టెంబర్ 3, 4, 5వ తేదీలలో విజయవాడలో నిర్వహించే రాష్ట్ర స్థాయి వర్క్ షాప్‌లో రాష్ట్రవ్యాప్తంగా 26 జిల్లాల నుండి యువతీ, యువకులు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఏఐవైఎఫ్ రాయదుర్గం తాలూకా అధ్యక్షుడు కుమార్ నాయక్, ఏఐవైఎఫ్ నాయకులు దినకర్, మాధవ్,చరణ్, బాలాజీ, హనుమంతు,లోహిత్,మనోజ్ పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

విశాలాంధ్ర, బొమ్మనహాళ్.. ప్రతిఒక్కరు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని రాయదుర్గం సివిల్ జ్యుడీషియల్ కోర్టు జడ్జి రమ్య అన్నారు. శనివారం బొమ్మనహాళ్లోని కస్తూరిబా గాంధీ బాలికల విశ్వవిద్యాలయలో మండల న్యాయ సేవ సమితి ఆధ్వర్యంలో న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. జడ్జి రమ్య విద్యార్థులతో మాట్లాడుతూ ముఖ్యంగా బాలికలు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని తెలిపారు. ఉన్నత చదువులు చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. న్యాయం ప్రతి ఒక్కరి హక్కు అని అన్నారు. చట్టాలపై అవగాహన ఎంతో అవసరమని పేర్కొన్నారు. రాజ్యాంగం అందరికీ సమాన హక్కులను కల్పించిందన్నారు. ప్రతిఒక్కరికీ చట్టాల గురించి తెలియాలని, న్యాయ అవగాహన సదస్సు కల్పిస్తామన్నారు. బాలికలు ప్రతి ఒక్కరూ పూర్తిస్థాయిలో విద్యావంతులుగా అయినప్పుడే చట్టాల పట్ల అవగాహన చేసుకోగలుగుతారని తెలిపారు.

సీపీఐ పార్టీని బలోపేతం చేయండి

▸ జిల్లా కార్యదర్శి సి.జాఫర్

విశాలాంధ్ర, ఉరవకొండ : నియోజకవర్గంలో సిపిఐ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కూడా కృషి చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి సి. జాఫర్ అన్నారు. శనివారం ఉరవకొండలో ఐదు కళ్ళు సదాశివన్ భవన్ నందు కామ్రేడ్ మల్లేష్ అధ్యక్షతన తాలూకా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సి.జాఫర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటాలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. రైతులు వ్యవసాయ కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వారి పక్షాన నిలబడాలన్నారు. నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో కూడా పార్టీ శాఖలను ఏర్పాటు చేసుకొని పల్లె నిద్ర కార్యక్రమాలు చేపట్టారున్నారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ తాలూకా ఇంచార్జ్ కేశవరెడ్డి తాలూకా పార్టీ కార్యదర్శి మల్లికార్జున మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు పార్వతీ ప్రసాద్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎంబి చెన్నారాయుడు జిల్లా కమిటీ సభ్యులు మునాఫ్ తాలూకా కార్యవర్గ సభ్యులు వజ్రకరూరు సుల్తాన్ ముత్యాల శ్రీరాములు మంచినీళ్ల ప్రసాద్ వన్నూరు స్వామి మలరాయుడు అరుణ్ షరీఫ్ రాజారెడ్డి సిద్దేశ్వర తిమ్మరాజు మల్లేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

కామ్రేడ్ ఎంవి రమణ కుటుంబాన్ని పరామర్శించిన ఏపీ డిప్యూటీ స్పీకర్

విశాలాంధ్ర, అనంతపురం : ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకులు, విశాఖ ఉక్కు సాధన కన్వీనర్, సిపిఐ మాజీ జిల్లా కార్యదర్శి ఎంవి.రమణ గత రెండు రోజులు క్రితం అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకొని ఎంవి.రమణ కుమారుడు లాయర్ వేణు కుటుంబ సభ్యులను శనివారం ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ స్పీకర్ కాలువ శ్రీనివాసులు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీతి నిజాయితీ నిబద్ధత కలిగిన నాయకుడు అటువంటి వ్యక్తి మరణించడం సిపిఐ పార్టీకే కాదు సమాజం కూడా తీరని లోటు అన్నారు .ఎంవి రమణ ఆశయాల కొరకు సిపిఐ నాయకులు వారి కుటుంబ సభ్యులు ఆ దిశగా వెళ్లాలని తెలియజేశారు. ఎంతో మంది యువకులకు ఆదర్శవంతంగా నిలిచిన వ్యక్తి అని కొనియాడారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు ఆదినారాయణ, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ జే రాజారెడ్డి, ఏఐటియుసి నగర ప్రధాన కార్యదర్శి వీకె కృష్ణుడు పాల్గొన్నారు

విజయవాడలో అంబేద్కర్ స్మృతి వనంపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి..

- ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు అంజనప్రసాద్
- గుత్తిలో అంబేద్కర్ కూడలి వద్ద మోకాళ్ళపై నిరసన..

నిరసన తెలుపుతున్న నాయకులు

విశాలాంధ్ర, గుత్తి : అమరావతి రాజధాని నగరంలో సామాజిక న్యాయ శిల్పం అంబేద్కర్ విగ్రహంపై దాడి చేయడం హేయమయిన ఛర్యగా బావిస్తున్నామని ఎస్సీ,ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు పేర్కొన్నారు.శుక్రవారం అనంతపురం నగరంలో భారత రాజ్యంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఈ దారుణ ఛర్యను ఖండిస్తూ నిరసన తెలిపారు.పాల్గొన్న నాయకులు అనంతపురము జిల్లా ఏపీ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు అంజన ప్రసాద్ గౌరవ అధ్యక్షులు రామదాసు గుంతకల్లు నియోజకవర్గం ఇంచార్జ్ కరిడికొండ రాము గుత్తి పట్టణ అధ్యక్షులు హరి రాష్ట్ర కార్యదర్శి కాసిరావు గుత్తిమండల అధ్యక్షులు ఆబ్బెదొడ్డి లాలెప్ప ఉబిచర్ల ఓబులేసు హమాలీ రామాంజి అరటిపండ్ల చంద్ర శ్రీపురం రామాంజి తొండపాడు వెంకటేష్ రాజేష్ వేణు కన్నప్ప నాగార్జున ఉమేశ్వర కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆసుపత్రి వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలో డిస్పోజల్ చేయాలి..

▸ డీఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ ఈబి దేవి

విశాలాంధ్ర, అనంతపురం: ఆస్పత్రిలో వెలువడే వ్యర్థ పదార్థాలను శాస్త్రీయ పద్ధతిలో డిస్పోస్ చేయాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈబీ దేవి సూచించారు. అనంతపురం పట్టణంలోని ప్రైవేట్ యశోద ఆసుపత్రిని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆసుపత్రిలో వచ్చేటువంటి వ్యర్థ పదార్థాలను సక్రమమైన పద్ధతిలో డిస్పోజ్ చేయడం లేదని ఫిర్యాదులు అందడంతో డీఎంఅండ్ హెచ్‌వో తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా డీఎంఅండ్ హెచ్‌ఓ మాట్లాడుతూ... జిల్లాలో ఉన్నటువంటి అన్ని ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యం ఆసుపత్రిలో వెలువడేటువంటి వ్యక్తపదార్థాలను బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ వారితో అనుసంధానమై శాస్త్రీయ పద్ధతిలో వ్యక్తపదార్థాలను డిస్పోజ్ చేయాలని ఆదేశించారు .ముఖ్యంగా వ్యర్థ పదార్థాలను రకాలుగా విభజించుకొని పసుపు రంగు,ఎరుపు రంగు, నీలం రంగు, పంచర్ ప్రూఫ్ కవర్లలో వేయాలని వేసేముందు ఏ రంగు చెత్తకుండీలో ఏ చెత్త వేయాలో విభజించుకుని అందులో వేసి బయో మెడికల్ డిస్పోజల్ ప్రాంతానికి ఒప్పంద ప్రకారం పంపివేయాలని ఆదేశించారు బయో మెడికల్ వేస్ట్ ప్రమాదకరమైనవని పారవేసే ముందు ఒక్కసారి ఆలోచించాలని తెలియజేశారు

ఆసుపత్రుల యాజమాన్యం ఆసుపత్రులలో వెలువడే వ్యర్థ పదార్థాలను శాస్త్రీయ పద్ధతిలో డిస్పోస్ చేయక పోతే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో డెమో త్యాగరాజు, తదితరులు పాల్గొన్నారు

ఈ జీవితం ప్రజల కోసమే. అంకితం.. శక్తి ఉన్నంత వరకు సేవ చేస్తా

▸ నా ప్రతి అడుగు అనంత అభివృద్ధి వైపే ..
▸ అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి

విశాలాంధ్ర ,అనంతపురం : ప్రజలు కార్యకర్తలు చూపుతున్న అభిమానాన్ని ఎప్పటికీ మర్చిపోలేనని.. ఈ జీవితం ప్రజలకే అంకితమని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. శనివారం రోజు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ జన్మదిన వేడుకలు వాడ వాడనా ఘనంగా జరిగాయి. 50డివిజన్లు, నాలుగు పంచాయతీల పరిధిలో వేడుకలు కని వినీ ఎరుగని రీతిలో నిర్వహించారు. అర్బన్ కార్యాలయం వద్ద భారీ స్థాయిలో వేడుకలు నిర్వహించారు. వేలాది మంది కార్యకర్తలు, నాయకులు, అభిమానులు తరలిరావడంతో ఉదయం నుంచి రాత్రి వరకు సందడి వాతావరణం నెలకొంది. భారీ గజమాల వేసి తమ అభిమానాన్ని చాటు కున్నారు. పలువురు కీలక నాయకుల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేశారు. వీటిని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రారంభించారు. రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన వారిని, రక్తదానం చేసిన వారిని అభినందించారు. అనంతరం కార్యకర్తలు తెచ్చిన భారీ కేక్ కట్ చేసి వారికి తినిపించారు. మరోవైపు అన్ని డివిజన్లలోనూ కేక్ కటింగులు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రభుత్వాసుపత్రి, అనాథ శరణాలయాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తనపై ఇంతటి అభిమానం చూపుతున్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేశారు. భగవంతుని ఆశీస్సులు, ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతో నా శక్తి ఉన్నంత వరకు ప్రజలకు సేవ చేస్తానన్నారు. పుట్టిన రోజు సందర్భంగా బోకేలు, శాలువాలు తీసుకుని రావద్దని.. వాటి స్థానంలో పెన్నులు, పుస్తకాలు తీసుకుని రావాలని చెప్పానని.. ఇందుకు అంతా సహకరించారన్నారు. మరోవైపు పర్యావరణ పరిరక్షణలో భాగంగా నా పుట్టిన రోజు సందర్భంగా 10వేల మొక్కలు నాటుతున్నట్లు చెప్పారు.

బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న అరాచకాలను అరికట్టాలి

విశాలాంధ్ర, అనంతపురం : బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న అరాచకాలను రాష్ట్ర హిందూ వాహిని సంఘటన సభ్యులు ఖండించారు. . ఏ దేశంలో అరాచకాలు జరిగిన ప్రతి విషయంలోనూ హిందువుల పైనే దాడులు జరుగుతున్నాయి. ఇటీవల వాట్సప్ గ్రూపులోను సోషల్ మీడియాలో వస్తున్నటువంటి వీడియోలు చాలా నీచంగా ఉన్నాయి. హిందువుల మహిళలు పిల్లలను అని చూడకుండా పైశాచికంగా మానభంగాలు చేస్తూ చిత్రహింసలకు గురి చేయడం మానవత్వం అనిపించుకోదు అది క్రూరత్వానికి అద్దం పడుతోంది. బంగ్లాదేశ్ లో ఉన్న మన హిందువులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు త్వరితగతిన చొరవ తీసుకొని వారిని మన దేశానికి వచ్చేలాగా చేయాలని వాహిని సభ్యులు కోరారు. హిందువులపై దాడులకు శాశ్విత పరిష్కారాలను, చట్టాలను రూపొందించాలని తెలిపారు.. కార్యక్రమంలో సంఘ సభ్యులు బాబా ప్రసాద్, సంతోష్‌ఆంజనేయులు, బాలకృష్ణ సతీష్ రవికుమార్ సాయి, రామ్మోహన్, తదితరులు పాల్గొన్నారు.

మురిడి అంజన్న దర్శనానికి పోటెత్తిన భక్తులు..

విశాలాంధ్ర, డి.హిరేహాల్ : మండల పరిధిలోని మురిడి గ్రామంలో ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన మురిడి ఆంజనేయస్వామి వారి దర్శనం కోసం భక్తులు పోటెత్తారు. శ్రావణమాసం మొదటి శనివారం సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలను ఆలయ అర్చకులు నిర్వహించారు. శ్రావణ మాసంలో మురిడి ఆంజనేయ స్వామిని, నేమ్మకల్ ఆంజనేయస్వామిని, గుంతకల్లులో ఉన్న నెట్టికంటి ఆంజనేయ స్వామి వాళ్లను దర్శించుకుంటే ఎంతో పుణ్యం వస్తుందన్న భక్తులు విశ్వాసం. ఈ నేపథ్యంలో మురిడి గ్రామంలో వెలిసిన ఆంజనేయ స్వామికి ఆలయ అర్చకులు శ్రావణ శనివారం సందర్భంగా ఉదయాన్నే సుప్రభాత సేవ, గంగపూజ, పంచామృతాభిషేకం, వస్త్రాలంకరణ, పుష్పాలంకరణ, ఆకు పూజ, మహా మంగళ హారతి, నైవేద్య పూజలు అత్యంత వైభవంగా నిర్వహించారు. స్వామివారిని దర్శించుకోవడానికి నియోజకవర్గంతో పాటు జిల్లాలోని అనంతపురం, కళ్యాణ్ దుర్గం, గుంతకల్లు, రాప్తాడు, సత్య సాయి జిల్లాలో ధర్మవరం, పెనుగొండ, పుట్టపర్తి తదితర పట్టణాలతో పాటు అనేక గ్రామాల ప్రజలు హాజరై స్వామివార్లను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. తెల్లవారుజాము నుండి ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు ఇలాంటి ఇబ్బందులు లేకుండా స్వామివారిని దర్శించుకునేందుకు గట్టి బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈవో నరసింహారావు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే గుమ్మనూరును కలసిన టీడీపీ సీనియర్ నాయకులు

విశాలాంధ్ర, గుత్తి .. గుంతకల్లు నియో జకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరామ్‌ను అలాగే అనంతపురం జిల్లా టీడీపీ అధ్యక్షులు వెంకటశివుడు యాదవ్‌ను ఇంటి వద్ద శనివారం మర్యాదపూర్వకంగా కలిసి గుత్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవిని ఆశిస్తున్నట్లు తన బయోడేటాను సమర్పించి మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి తనకు కేటాయించాలని కోరారు. గత ముప్పై సంవత్సరాలుగా టీడీపీ పార్టీ లో క్రియాశీలకంగా పని చేస్తూ టీడీపీ పార్టీలోని కార్యకర్తలకు చేదోడు వాదోడుగా ఉంటూ ఏ పదవులు ఆశించకుండా పని చేశారని గుత్తి మండలం కరిడికొండ గ్రామానికి చెందిన సూర్యచంద్రుడు ఎమ్మెల్యేకు వివరించారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి తప్పకుండ మీకు న్యాయం చేస్తానని మాట ఇవ్వడం జరిగింది పాల్గొన్న టీడీపీ గుత్తి మండల నాయకులు తెలుగుయువత మండల అధ్యక్షులు సుధాకర్ నాయుడు సర్పంచ్ భరత్ బేతపల్లి ఎంపీటీసీ ధనుంజయ మాజీ సర్పంచ్ కృష్ణారావు మాజీ పట్టణ అధ్యక్షులు నరేంద్ర చౌదరి కరిడికొండ టీడీపీ నాయకులు ప్రభాకర్ నాయుడు లాయర్ మల్లికార్జున గుత్తి 15 వ వార్డు ఇంచార్జ్ జయన్న వైటి చెరువు సత్య గుత్తి ఆర్‌యన్ ఎస్‌సీ కాలనీ టీడీపీ ఇంచార్జ్ మందల నాగరాజు రామరాజు చంద్ర ప్రతాప్ నాయుడు నరేంద్ర వెంకటప్రసాద్ శివ వీరాంజి గిరిప్రసాద్ నాయుడు బ్రహ్మణ పల్లి చిన్నపెద్దిరెడ్డి పాల్గొన్నారు

ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు

రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని పిలుపు

విశాలాంధ్ర, గుత్తి : పట్టణలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ 89వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా గుత్తి పట్టణంలో శనివారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు నిర్వహించారు.ఈ క్రీడా పోటీల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకులు పి.నారాయణస్వామి ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి రమణయ్య కుల్లాయి స్వామి హాజరయ్యారు. నాయకులు మాట్లాడుతూ ప్రతి ఒక్క యువతీ, యువకులు విద్యతోపాటు క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. జిల్లా,రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని వారు ఆకాంక్షించారు. ఇలాంటి కార్యక్రమాలను ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నిర్వహించడం హర్షించదగ్గ విషయం అని వారన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి తప్పనిసరిగా క్రీడా స్ఫూర్తిని కలిగి ఉండాలని అన్నారు. క్రీడల వలన అనేక ఉపయోగాలు ఉన్నాయని అన్నారు.క్రీడలు మానసిక ఉల్లాసాన్ని శారీరక ధృఢత్వానికి దోహదపడతాయన్నారు. క్రీడలలో గెలుపు ఓటములు సహజమని ప్రతి ఒక్క విద్యార్థి క్రీడలలో రాణించాలని ఆకాంక్షించారు. ఏఐఎస్ఎఫ్ విద్యార్థి ఉద్యమాలతో పాటు క్రీడలు నిర్వహించడంలో కూడా ముందుంటుందని తెలిపారు. ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడా పోటీలు విజయవంతం కావాలని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ గుంతకల్ నియోజకవర్గం కార్యదర్శి వెంకట్ నాయక్ కోశాధికారి చిన్న నాయకులు అఖిల్ సునీల్ విజయ్ నరసింహ సునీల్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్పీని కలిసిన దళిత నాయకులు

రాజకీయాలకు అతీతంగా న్యాయం చేయాలని విన్నపం

విశాలాంధ్ర, ఉరవకొండ .. అనంతపురం ఎస్పీ మురలీకృష్ణను దళిత గిరిజనుల హక్కుల సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మీనుగ గోపాల్ శనివారం ఎస్పీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లాలో ఎస్సీ ఎస్టీ ప్రజలకు అండగా ఉంటూ ఎస్సీ ఎస్టీ యాక్ట్ ను పటిష్ఠ పరచాలని, విద్యార్తినుల, మహిళల పట్ల దళిత గిరిజనుల పట్ల దౌర్జన్యాలు దాడులు జరిగితే రాజకీయాల కతీతంగా న్యాయం చేయాలని, శాంతిభద్రతలను కాపాడవలసినదిగా జిల్లా ఎస్పీ కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిజిహెచ్ఎస్ఎస్ అనంతపురం జిల్లా మహిళా అధ్యక్షురాలు వజ్రకరూరు మేరీ పాల్గొన్నారు.

ఢిల్లీ ఎర్రకోటలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ఎంపికైన మెడికోలు

విశాలాంధ్ర, అనంతపురం : భారత దేశ ప్రభుత్వం అత్యంత ప్రతష్టాత్మకంగా డిల్లీ లోని ఎర్రకోట లో నిర్వహించే ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు అనంతపురం ప్రభుత్వ వైద్య కళాశాల లో ద్వితీయ సంవత్సరం ఎమ్‌బిబిఎస్ చదువుతున్న ఎ.జి.పరిణీత సాయి, కె.హర్ష శ్రీ విష్ణులు ఎంపికైనట్లు మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎస్ మాణిక్య రావు తెలిపారు. ఎన్ ఎస్ఎస్ సమాజ సేవా కార్యక్రమాలలో, మేరి మట్టి మేరా దేశ్,అమృత వాటిక,రక్తదానం,మొక్కలు నాటే కార్యక్రమంలు, అవయవ దానం, కూచిపూడి, భరతనాట్యం, శాస్త్రీయ సంగీతం తదితర అంశాలలో ప్రావీణ్యాన్ని గుర్తించి డాక్టర్ ఎన్ టి ఆర్ అరోగ్య విశ్వ విద్యాలయం తరపున ఇన్చార్జి వైస్ ఛాన్సలర్ డాక్టర్ నరసింహం,రిజిస్ట్రార్ డాక్టర్ రాధికా రెడ్డి,ఎన్ ఎస్ ఎస్ సమన్వయ కర్త డాక్టర్ వివేకానంద లు మా విద్యార్థుల ప్రతిభను గుర్తించి సెలెక్ట్ చేశారని ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.మాణిక్యరావు తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ నుంచి 20 మంది యువకులకు ఈ కార్యక్రమంలో పాల్గొనే అవకాశం కల్పించగా అందులో అనంత వైద్య విద్యార్థులు ఇద్దరు సెలెక్ట్ కావడం హర్షణీయం అన్నారు. విద్యార్థుల ను ఎన్ఎస్ఎస్‌లో ఇలాంటి అవకాశాలు వచ్చేలా ప్రోత్సహిస్తున్న మా కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఆదిరెడ్డి పరదేశి నాయుడు అభినందనీయుడు అన్నారు. ఈ నెల 11 వ తేదీన విద్యార్థులు ఢిల్లీకి వెళ్లి రాష్ట్రపతి భవన్ దగ్గర ఇంటర్నేషనల్ యూత్ హాస్టల్ లో 13,14,15 మూడు రోజులు ఆతిధ్యం తీసుకోనున్నారు. ఢిల్లీలోని ముఖ్య ప్రదేశాలు చూసి ఆ రోజు సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొంటారన్నారు.

పాఠశాల అభివృద్ధికి తోడ్పడండి..

: ఎమ్మెల్యే పరిటాల సునీత

విశాలాంధ్ర, రాప్తాడు .. పాఠశాల అభివృద్ధికి స్కూల్ మేనేజ్మెంట్ కమిటీలు తోడ్పడాలని ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. రాప్తాడు మండలం మరూరు గ్రామానికి చెందిన స్కూల్ కమిటీ చైర్మన్ ఎం.ఆదినారాయణ, వైస్ చైర్మన్ లక్ష్మీదేవి, ఆత్మకూరు మండలం వేపచెర్ల గ్రామానికి చెందిన స్కూల్ కమిటీ చైర్మన్ సౌందర్య శనివారం మర్యాద పూర్వకంగా రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతను అనంతపురం క్యాంప్ కార్యాలయంలో ఆయా గ్రామాల టీడీపీ నాయకులతోపాటు కలిసి ఎమ్మెల్యేను పాట చాలా కమిటీ సభ్యులు సన్మానించారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 11, ఆగస్టు 2024

గురుకుల పాఠశాల సమస్యలపై ప్రత్యేక దృష్టి

- ప్రభుత్వానికి నివేదిక ఇస్తాం..
- రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్

విశాలాంధ్ర-పెనుకొండ : పెనుకొండలోని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలను ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్‌నాయక్ ఆకస్మిక తనిఖీ చేశారు. గురుకుల పాఠశాలలో విధ్యర్దులను కలసి వారితో పాఠశాలలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలు సమస్యలు, ఇబ్బందులను వడిత్యా శంకర్ నాయక్ దృష్టికి విద్యార్థులు తీసుకువచ్చారు. పాఠశాలలో వంటగది, బాత్రూమ్ లను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పెనుకొండ బాలికల గిరిజన గురుకుల పాఠశాలలో పలు సమస్యలు గుర్తించామని, ఉపాధ్యాయుల కొరత, పాఠశాల మెయింటైన్‌లో సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. గిరిజన సంక్షేమ కొరకు ప్రభుత్వాలు కృషి చేస్తాయని, పాఠశాలలో సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. పాఠశాలలో చిత్తశుద్ధితో పనిచేయాలని అధికారులు, సిబ్బందికి సూచించామని వడిత్యా శంకర్ నాయక్ పేర్కొన్నారు.

ప్రజలందరికీ నాణ్యమైన వైద్యమందించాలి..

- చిత్తశుద్ధితో పనిచేస్తేనే ఆసుపత్రికి మంచి గుర్తింపు
- రోగులను ఆప్యాయంగా పలుకరించాలి
- ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

విశాలాంధ్ర-ధర్మవరం: ప్రజలందరికీ నాణ్యమైన వైద్యమును అందించినప్పుడే ఆసుపత్రికి మంచి గుర్తింపు లభిస్తుందని ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణములో పలు ప్రైవేట్ ఆసుపత్రులను వారి చేతుల మీదుగా ప్రారంభించారు. ఇందులో పుట్టపర్తి రోడ్-గండికోట సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, బత్తలపల్లి రోడ్డు-శ్రీ సత్య చిన్న పిల్లల హాస్పిటల్, స్మైల్ డెంటల్ హాస్పిటల్ లను మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆసుపత్రులలో దైవ చిత్రపటాలకు పూజ చేసి వారి చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ప్రజలకు వైద్యం చేసే అవకాశం ప్రతి ఒక్కరికీ రాదని అది వైద్యులకు మాత్రమే దేవుడిచ్చిన వరమని తెలిపారు. సైన్స్ టెక్నాలజీ పెరిగే కొద్దీ ప్రజలలో వివిధ జబ్బులకు కూడా వైద్య విభాగంలో మంచి వైద్యం అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఆసుపత్రిలో రోగులకు తగ్గ మౌలిక వసతులు ఉండాలని తెలిపారు. రోగులను ఆప్యాయంగా, గౌరవంగా పలుకరించాలని, నాణ్యమైన వైద్యం అందించినప్పుడే వైద్యునికి మంచి గుర్తిస్తుందని తెలిపారు. కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా రోగులు అనంతపురం, కర్నూల్, బెంగళూరు, చెన్నై వెళ్లకుండా ఈ ఆసుపత్రిలో వైద్య సేవలను అందుకోవాలని తెలిపారు. ప్రజల కొరకు మంచి వైద్యాన్ని అందించే ప్రతి ప్రైవేట్ ఆసుపత్రికి నా సంపూర్ణ సహకారం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలక్కం మధుసూదన్ రెడ్డి, ధర్మవరం బిజెపి అసెంబ్లీ ఇన్చార్జ్ హరీష్ కుమార్, బిజెపి జాతీయ నాయకులు అంబటి సతీష్, మాజీ ఎంపీపీ వేణుగోపాల్ రెడ్డి, షాకే ఓబులేసు, జింక చంద్రశేఖర్ పాల్గొన్నారు.

పరిశుభ్రతతోనే స్వచ్ఛభారత్

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణ గ్రామీణ ప్రాంతాలలో వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతతోనే స్వచ్ఛభారత్ సాధ్యమవుతుందని ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు. శనివారం తొలుత పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయంలో నియోజకవర్గంలోని ఐదు పంచాయతీలకు స్వచ్ఛభారత్ మిషన్ పథకం కింద ఐదు ట్రాక్టర్లను మంత్రి పంపిణీ చేస్తూ, జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రధానమంత్రి 2014 అక్టోబర్ 2న స్వచ్ఛభారత్ ప్రారంభించారని, 2019లో దేశంలోని గ్రామాలలో ఓపెన్ డిఫికెషన్ ఫ్రీ చేయడం జరిగిందని, 2023-24 లో ఓడిఎఫ్‌ను ప్లస్ గ్రామాలుగా మార్చుటకు ప్రధాన మంత్రి మోడీ కృషి చేశారని తెలిపారు. దేశవ్యాప్తంగా ప్రధానమంత్రి స్వచ్ఛభారత్ గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తూ, భాగస్వాములు కావాలని పిలుపు ఇచ్చారన్నారు. దేశంలో 12 కోట్ల వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించడం జరిగిందని తెలిపారు. ఘన, వ్యర్థ నిర్వహణ, ద్రవ పదార్థాల నిర్వ హణ, గ్రామాలను పరిశీలన చేయుటకు నాడు నియోజకవర్గంలోని ఐదు పంచాయతీలకు ఐదు ట్రాక్టర్లు ఇవ్వడం శుభదాయకమని, దీనివల్ల గ్రామాలు పరిశుభ్రంగా ఉండే అవకాశం ఉందన్నారు. పంచాయతీల ద్వారా తడి చెత్త పొడి చెత్త వేరుగా చేసి, తదుపరి చెత్త నుండి సంపదను తయారు చేయడం జరుగుతుందని తెలిపారు. ధర్మవరం మండలంలో రావులచెరువు, మల్ల కాలువకు, తాడిమర్రి మండలంలో దాడి తోటకు, బత్తలపల్లి లో సంజీవపురం మాల్యవంతం గ్రామాలకు మొత్తం ఐదు ట్రాక్టర్లను ఇవ్వడం జరిగిందని, ఈ వాహనాలతో అధికారుల పర్యవేక్షణతో గ్రామాలు పరిశుభ్రతంగా ఉండేటట్లు చేయాలని తెలుపుతూ ప్రజలకు కూడా స్వచ్ఛభారత పట్ల అవగాహన కల్పించాలని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ స్వచ్ఛభారత్ కార్యక్రమంపై నూటికి నూరు శాతం విజయాన్ని సాధించాలన్న ధీమాతో ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, ఆర్డీవో వెంకట శివరామిరెడ్డి, ఎమ్మార్వో నట రాజా, ఎంపీడీవో నబి రసూల్, ధర్మవరం అసెంబ్లీ ఇన్చార్జ్ హరీష్ కుమార్, జింక చంద్రశేఖర్, షాకే ఓబులేష్ పాల్గొన్నారు.

రేషన్ షాప్‌ను ప్రారంభించిన మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప

విశాలాంధ్ర-గోరంట్ల : గోరంట్ల మండలంలోని పుట్టగుండ్లపల్లి పంచాయతీ కొత్తపల్లి గ్రామంలో షాప్ నెంబర్ - 35 పౌరసరఫరాల దుకాణంను ప్రారంభించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ పార్లమెంటు సభ్యులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు నిమ్మల కిష్టప్ప పాల్గొని రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. అలాగే మందలపల్లి పంచా యతీ సీనియర్ నాయకులు మాజీ జడ్పిటిసి గోపాల్ రెడ్డి ,పుట్టగుండ్లపల్లి మందల పల్లి పంచాయితీ టిడిపి పార్టీ నాయకులు సాయిప్రసాద్, మాజీ ఎంపీటీసీ గంగాద్రి, సీన డీలర్ పాపన్న, వెంకటశివప్ప, సూర్యప్రకాష్ రెడ్డి, హనుమంత్ రెడ్డి చంద్రయప్ప, శ్రీరామప్ప, మండలపల్లి నుంచి శంకర, వెంకటశివ, లక్షినారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అరుణాచలానికి ప్రత్యేక బస్సులు

డిపో మేనేజర్ సత్యనారాయణ

విశాలాంధ్ర-ధర్మవరం: ఈనెల 19వ తేదీ పౌర్ణమి సందర్భంగా అరుణాచలం గిరి ప్రదర్శన, కాణిపాకం గోల్డెన్ టెంపుల్ దర్శనార్థం ధర్మవరం ఆర్టీసీ డిపో నుండి ఈ నెల 18వ తేదీ ఉదయం 6 గంటలకు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సును ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ సత్యనారాయణ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ ప్రత్యేక బస్సులో రానుపోను చార్జీలు 1400 రూపాయలు మాత్రమే ఉంటుందని తెలిపారు. ఆసక్తి గల భక్తాదులు ఆన్లైన్లో గాని బస్టాండ్ రిజర్వేషన్ కౌంటర్లో కానీ సీట్లు రిజర్వేషన్ చేసుకునే అవకాశం ఉందని వారు తెలిపారు. "భగవంతుని సేవలో భక్తుల సేవలో ఏపీఎస్ ఆర్టీసీ!!" ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. కావున ఈ అవకాశాన్ని భక్తాదులు సద్వినియోగం చేసుకొని ఆర్టీసీ ఆదాయ అభివృద్ధికి తోడ్పడాలని తెలిపారు. మరిన్ని వివరాలకు సెల్ 6303151302కు గాని 9959225859 కు గాని సంప్రదించాలని తెలిపారు.

ఘనంగా ఏడు శనివారాల వ్రతం..

సామూహిక వ్రతంలో పాల్గొన్న మహిళలు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని శ్రీనివాస నగర్‌లో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఏడు శనివారాల వ్రతం అత్యంత వైభవంగా నిర్వహించారు.. వేదమంత్రాలు మంగళ వాయిద్యాలు నడిమ 32 మంది మహిళలచే సామూహిక వ్రతం చేయించినట్లు ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు చెన్నం శెట్టి జగదీష్, అర్చకులు రాజేష్ ఆచారి, కార్యదర్శి జింక రాజేంద్రప్రసాద్, కోశాధికారి చెన్నం శెట్టి రమేష్ తెలిపారు. తొలుత లక్ష్మీ వెంకటేశ్వర స్వామిని వివిధ అభిషేకాలు నిర్వహించిన అనంతరం వివిధ పూలమాలలతో అలంకరించి ప్రత్యేక పూజలను అర్చకులు నిర్వహించారు. తదుపరి 32 మంది మహిళల చేత స్వామి వారి చిత్రపటం ముందు సామూహికంగా వేదమంత్రాలు నడుమ వ్రతం కొనసాగించడం జరిగిందని తెలిపారు. దాదాపుగా 15 సంవత్సరాల నుంచి ఈ వ్రతం చేయిస్తున్నామని, సమాజ శ్రేయస్సు కొరకు, కుటుంబాల కష్టాలు కడ తీర్చేందుకే ఈ వ్రతం చేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఘనంగా యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవం...

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని కాకతీయ ఇంగ్లీష్ మీడియం పాఠశాల యందు యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు జెడ్పిశెట్టిపీ జయచంద్రారెడ్డి అధ్యక్షతన యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జిల్లా చెస్ టోర్నమెంట్ ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా పూర్వ యూటీఎఫ్ నాయకులు హనుమంతరావు, అల్లా బకాష్ లో పతాక ఆవిష్కరణ గావించి పతాక గీతాన్ని ఆలపించారు. అనంతరం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్. జయ చంద్రారెడ్డి ఎం. సుధాకర్లు మాట్లాడుతూ యుటిఎఫ్ అధ్యయనము, అధ్యాపనం, సామాజిక స్పృహ, అనే సిద్ధాంతాలతో ఏర్పడి, హక్కులు, బాధ్యతలు, రెండు నేత్రాలుగా ఉపాధ్యాయుల పక్షపాతిగా సమస్యల పరిష్కారంలో ఎన్నో రాజీలేని పోరాటాలు చేసిందని తెలిపారు. మరో 50 ఏళ్ల పాటు ఈటీఎఫ్ వర్ధిల్లాలని ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరి పైన ఉందని తెలిపారు. ఈ సరణోత్సవాల సంబరాలలో భాగంగా జిల్లా సాయి చెస్ట్ టోర్నమెంటును సీనియర్ యుటిఎఫ్ నాయకులు హనుమంతరావు, అల్లా బకాష్ ప్రారంభించారు. జిల్లావ్యాప్తంగా దాదాపు 36 మంది చేసి క్రీడాకారులు పాల్గొనడం జరిగిందని తెలిపారు. చదువుతోపాటు క్రీడల పట్ల ప్రతి ఒక్కరూ రాణించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నారాయణస్వామి, కిష్టప్ప సాయి గణేష్, రామకృష్ణ నాయక్, లక్ష్మయ్య, హరిశంకర్, ఆంజనేయులు, అమర్ నారాయణరెడ్డి, ఆదిరెడ్డి, నాగేంద్ర కుమార్, సాయినాథ్ రెడ్డి, కృష్ణారెడ్డి, జయరాములు, ఈశ్వరయ్య, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మీనారాయణ, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

నంద రాఘవ దాతృత్వం

విశాలాంధ్ర-ధర్మవరం : పట్టణంలోని ప్రముఖ వ్యాపారవేత్త, దాత అయిన సంధ రాఘవ పట్టణంలో మరోసారి దాతృత్వం చాటుకున్నారు. ఇందులో భాగంగా పట్టణంలోని రామ్ నగరుకు చెందిన బాలము చాలమ్మ అనే వృద్ధురాలు మృతి చెందింది. అంత్యక్రియలకు జరుపుకొనుటకు ఆర్థిక స్తోమత లేదని సాలమ్మ కొడుకు నాగప్ప దిక్కుతోచని పరిస్థితుల్లో తారక్చేయిత ట్రస్ట్‌ను సంప్రదించారు. తారక్ చేత ట్రస్ట్ వారు ప్రముఖ వ్యాపారవేత్త, దాత అయిన సంధ రాఘవను సంప్రదించగా, అప్పటికప్పుడే రూ.6 వేల ఆర్థిక సహాయాన్ని అంతక్రియలకు గాను అందజేశారు. తారక్ చేయుట ట్రస్టు వారు, బాధిత కుటుంబీకులు కృతజ్ఞతలు తెలియజేశారు.

జెసి దివాకర్‌రెడ్డిని కలిసిన మాజీ మంత్రి పల్లె

విశాలాంధ్ర-పుట్టపర్తి/కొత్తచెరువు : హైదారాబాద్‌లోని జేసీ నివాసంలో మాజీ మంత్రి జెసి దివాకర్ రెడ్డిని శనివారం మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి ఆయన ఆరోగ్యం, కుటుంబ యోగ క్షేమాలను పల్లె అడిగి తెలుసుకున్నారు. నేటి పరిస్థితుల్లో ఏపి రాష్ట్రానికి చంద్రబాబు నాయుడు నాయకత్వం ఎంతో అవసరం అన్నారు. గత ఐదేళ్ల జగన్ పాలనలో రాజధాని లేని ఏపి ని ఊహించుకోవడం, పాలన అస్తవ్యస్తంగా, రాష్ట్రం ఆర్థికంగా దివాలా తీయడం వంటి విషయాలపై వారు సుదీర్ఘంగా చర్చించారు. 50 ఏళ్ల రాజకీయ చరిత్రలో ఇలాంటి పరిస్థితిని చూడలేదని జేసి ఆసక్తికర విషయాలు వెల్లడించారు. గత వైసీపీ పాలనపై ప్రజలు తీవ్ర వ్యతిరేకత రావడం వల్లనే చంద్రబాబు పాలనపై ప్రజలు మొగ్గు చూపినట్లు తెలిపారు. దీనికి తోడు యువ నాయకుడు జన సేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ కలయిక, టీజేపీ అనుభవం మూడు పార్టీల కూటమి ప్రభుత్వం రావడం రాష్ట్రానికి ఎంతో లాభదాయకం అన్నారు. కరువు ఉమ్మడి జిల్లాలైన అనంత సత్యసాయి ప్రాంతాలకు తక్షణం కృష్ణా జలాలు తీసుకొని రావల్సిన అవసరం ఎంతైనా ఉందని గుర్తు చేశారు. నీళ్లు ఉంటే ప్రజలు ప్రభుత్వ ఉచిత పథకాలపై ఆలోచన చేయరని జేసి దివాకర రెడ్డి గుర్తు చేశారు. ఈ జిల్లాకు కృష్ణా జలాలు తీసుకొని రావడం చంద్రబాబుతోనే సాధ్యమని పేర్కొన్నారు. రాజకీయ పరి పాలన అనుభవం కలిగిన వ్యక్తి చంద్రబాబు నాయుడు లాంటి వ్యక్తులు సుదీర్ఘ కాలం ముఖ్యమంత్రిగా ఉంటే రాష్ట్రం ఆర్థికంగా సామాజికంగా వెనుకబడిన ప్రాంతాలు అభివృద్ధి సాదిస్తుందని అన్నారు.

పలువురు ఎస్సైలు సిఐలు బదిలీ

విశాలాంధ్ర-పెనుకొండ : పెనుకొండ నియోజకవర్గంలో 6 పోలీస్‌స్టేషన్లో ఉండగా గోరంట్ల పోలీస్‌స్టేషన్‌కు అనంతపురంలో పనిచేస్తున్నటువంటి శేఖర్ను గోరంట్లకు బదిలీ చేశారు. అలాగే పెనుకొండలో పనిచేస్తున్న ఎస్సై రాజేష్‌ను కియా పోలీస్ స్టేషన్కు బదిలీ చేశారు. కియా పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న రంగడు యాదవ్ను, పరిగి పోలీస్ స్టేషన్ కి బదిలీ చేశారు. నల్లమడ లో ఎస్ఐగా పనిచేస్తున్న రమేష్ బాబును సోమందేపల్లి ఎస్సైగా బదిలీ చేశారు. వీరు త్వరలోనే స్టేషన్ పరిధిలో విధులలో చేరునున్నారని సమాచారం.

18న కూటమి ప్రభుత్వ కురుబ ప్రజా ప్రతినిధులకు సన్మానం

విశాలాంధ్ర-పెనుకొండ : ఆగష్టు 18వతేదిన కూటమి ప్రభుత్వ కురుబ ప్రజా ప్రతినిధు లైన బిసి సంక్షేమ శాఖా మంత్రి సవితమ్మకి, హిందూపురం పార్లమెంట్ మెంబర్ బికే పార్థసారథికి, కర్నూలు ఎం పి బస్తిపాటి నాగరాజుకి శ్రీసత్యసాయి జిల్లా మరియు పెనుకొండ నియోజకవర్గం కురుబసంఘం ఆధ్వర్యంలో ఘణంగా సన్మానించాలని కురుబసంఘం నేతలు తీర్మానించారు. సన్మాన కార్యక్రమం నిర్వహణ పై సంఘం నాయకులు శనివారం పట్టణంలోని అన్నాక్యాంటిన్ కార్యాలయం నందు సమావేశం నిర్వహించారు. 18వ తేది ఆదివారం పట్టణంలోని వస్నిక ఫంక్షన్ హాలునందు సన్మాన కార్యక్రమం నిర్వహిస్తామని, ఈ కార్యక్రమానికి జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలోని కురుబ కులబాందవులు అందరు హాజరు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమ నిర్వహన గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో కురుబ సంఘం జిల్లానాయకులు సామకోటి ఆదినారాయణ, తలమర్ల కమ్మన్న, మల్లికార్జున, గుమ్మయ్యగారిపల్లి నారాయణ స్వామి, మాజీ జడ్ పిటిసి రాంపురం సర్పంచ్ శ్రీనివాసులు, మాజీ జడ్పీటీసీ రామక్రిష్ణ, మండల కన్వీనర్ సిద్దలింగప్ప, సోమందేపల్లి మండల టీడీపీ కన్వీనర్ సిద్ద లింగప్ప, మాజీసర్పంచ్‌లు అశ్వర్థనారాయణ, మనోహర్, అడుదాకులపల్లి ఈశ్వర్ ప్రసాద్, సోమందేపల్లి కురుబసంఘం నాయకులు శ్రీనివాసులు, బండపల్లి శివయ్య, మహదేవపల్లి మత్యాలు, వెంకటరాముడు పాల్గొన్నారు.

పార్థసారథి కాలనీలో మౌలిక వసతులు కల్పిస్తాం..

ఎమ్మెల్యే కందికుంట

విశాలాంధ్ర-కదిరి : మున్సిపల్ పరిధిలోని పార్థసారథి కాలనీలో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఆదేశించారు. శనివారం ఆయన పార్థసారథి కాలనీలో సుడిగాలి పర్యటన చేశారు. కాలనీ ఏర్పాటు అయ్యి దాదాపు 20సంవత్సరాలు కావస్తున్నా సరైన రోడ్లు, వీధి లైట్లు, మురుగు కాలువలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, కాలనీ వాసులు ఆయన దృష్టికి తీసుక రాగానే తక్షణమే సంభంధిత అధికారులను పిలిపించి కాలనీ లో మౌలిక వసతులు కల్పనలో ప్రత్యేక దృష్టి పెట్టి పనులు సకాలంలో పూర్తి చెయ్యాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

అంజన్న ఆలయంలో ప్రత్యేక పూజలు

అన్నదానం కోసం లక్ష విరాళం

విశాలాంధ్ర-కదిరి: శ్రావణ మాసం మొదటి శనివారం సందర్భంగా పాలపాటిదిన్నె ఆంజనేయ స్వామి ఆలయంలో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఆలయ అధికారులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్న దాన కార్యక్రమానికి తన వంతు సాయంగా లక్ష రూపాయలు ఆలయ కమిటీకి అందచేశారు.

మీటర్ రీడర్సుకు ఉపాధిని కల్పించండి...

ఆరోగ్యశాఖ మంత్రికి వినతి ..

విశాలాంధ్ర-ధర్మవరం: లీడర్స్ సమస్యలను, మీటర్ రీడర్స్ కాంట్రాక్టర్లు ఇస్తున్నటువంటి ఫీజు రేటు పై మాకు న్యాయం చేయాలని, ఉపాధి కోల్పోకుండా తగన చర్యలు గైకొని మాకు న్యాయం చేయాలని కోరుతూ స్థానిక ఆర్డిఓ ఆఫీసులో మంత్రి సత్య కుమార్ యాదవ్ పర్యటన సందర్భంగా మీటర్ రీడర్స్ కాంట్రాక్టర్లు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మీటర్ రీడర్స్ ఉపాధి కోల్పోయి కుటుంబాలు వీధిన పడే ప్రమాదం ఉందని, మీటర్ రీడర్స్ కు ఏస్కో అకౌంట్ ద్వారా జీతాలు ఇవ్వాలని వారు తెలిపారు. ఉద్యోగ భద్రత కల్పించి సంస్థలోని ఏదో రకంగా ఉపాధి చూపాలని అడగడం జరిగిందన్నారు. స్పందించిన మంత్రి సత్తు కుమార్ యాదవ్ మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వంలో ఏ కార్మికునికి కూడా అన్యాయం జరగకుండా చూస్తానని వారు హామీ ఇచ్చారు. మీ సమస్యలను విద్యుత్ శాఖ మంత్రి, ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ద్వారా సమస్య పరిష్కరించే విధంగా కృషి చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి వై. రమణ. ఎస్పీడీసీఎల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కిరణ్ కుమార్, అనంతపురం జిల్లా కోశాధికారి దస్తగిరి, జగదీష్, కొండయ్య ,క్రాంతి, రవి, రమేష్, బాబావాలి తదితరులు పాల్గొన్నారు.

13న బెస్ట్ యూనివర్సిటీలో స్నాతకోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-గోరంట్ల: గోరంట్ల మండలం లోని (బెస్ట్) భారతీయ ఇంజినీరింగ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఇన్నోవేషన్ యూనివర్శిటీలో రెండవ స్నాతకోత్సవ వేడుకలు ఈ నెల 13 న నిర్వహిస్తున్నట్లు యునివర్సిటీ రిజిస్ట్రార్ జయప్రకాష్ తెలిపారు. స్నాతకోత్సవం వేడుకలలో శౌర్య దోవల్, వాన్ ఫెలో, టార్చ్ ఇన్వెస్ట్‌మెంట్స్ ఏండి ,సీనియర్ అడ్వైజర్ - సీనియర్ అడ్వైజర్ పసిఫిక్ క్యాపిటల్,యూ కే, జిసి మెంబర్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. విద్యాపరంగా ప్రతిభ కనబరిచిన 150 మంది గ్రామీణ ప్రాంతాల విద్యార్థులతో సహా 242 మంది గ్రాడ్యుయేట్ లను స్మారకార్థం కాన్వొకేషన్ వేడుకలు నిర్వహించ నున్నారన్నారు. ముగ్గురు బంగారు పతక విజేతలు మరియు ఇద్దరు రజత పతక విజేతలు వారి అసాధారణ ప్రయత్నాలకు గౌరవించబడతారన్నారు. ముఖ్య అతిథి బెస్ట్ యూనివర్సిటీ ఇంక్యుబేషన్ సెంటర్‌ను ప్రారంభిస్తారనీ, బెస్ట్ యూనివర్సిటీ ఇంక్యుబేషన్ కింద తొమ్మిది స్టార్టప్‌లలో యువపారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తారన్నారు. భరత్ లాల్ మీనా మరియు ఛాన్సలర్ కాన్వొకేషన్‌కు అధ్యక్షత వహించిన డా.రూపా వాసుదేవన్ లు పాల్గొంటారన్నారు. తమ లక్ష్యాలను సాధించడానికి అవిశ్రాంతంగా కృషి చేసిన మా గ్రాడ్యుయేట్ల విజయాలను జరుపుకోవడం మాకు గర్వకారణం"అని వైస్ ఛాన్సలర్ డాక్టర్ పి.సుబ్రహ్మణ్య యడపదితాయ అన్నారు. శౌర్య దోవల్ మాతో చేరడం మాకు గర్వకారణం అన్నారు.

పత్తి పంటను ధ్వంసం చేసిన గుర్తుతెలియని వ్యక్తులు ..

విశాలాంధ్ర - అగళి : మండలంలోని పి. బ్యాండగెర పంచాయతీ కెంకర గ్రామంలో నివాసి రైతు నరసింహ రాజు అను వ్యక్తి తన పొలంలో అర ఎకరాకుపైగా పత్తి పంటను సాగు చేసుకుని, పత్తి పంటను శుక్రవారం గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేసినట్లు బాధిత బోరున విలపించాడు. నెల రోజుల నుండి కష్టపడి పత్తి పంట క్రాస్ చేసి కూలిలను తన భార్య కలిసి క్రాస్ చేసుకున్న పత్తి పంట మరో నెల లోపల పత్తి పంట చేతికి వచ్చేదని, ఇలాంటి సమయంలో రాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఏకంగా సాగు చేసుకున్న పత్తి పంటను సగం పైగాధ్వంసం చేసారని, ఉదయం పొలం లోకి వెళ్లి చూడగానే పత్తి చెట్లను పెరికేసిన పరిస్థితిని స్థానిక ప్రజలు గమనించి పత్తి రైతు నరసింహా రాజు స్థానిక పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేయగా కెంకర గ్రామంలో నరసింహారాజు పొలాలను స్థానిక ఎస్సై వీరేష్ పరిశీలన చేసి పత్తి పంటను ధ్వంసం చేసిన దుండగులను వెంటనే అదుపులో తీసుకుంటామని తెలియజేశారు. పత్తి పంట దంసమైన పొలానికి ప్రభుత్వం ఆర్థిక సాయం అందించే అదుకావాలని రైతు నరసింహ రాజు డిమాండ్ చేశారు.

వికలాంగులకు ఆర్థిక సహాయం

జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి.

బాధిత కుటుంబ సభ్యులతో దాతలు..

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని తారకరామా పురానికి చెందిన వికలాంగుడైన నాగేంద్రకు ఆర్థిక ఇబ్బంది ఉన్నందువలన, ఆ కుటుంబానికి పదివేల రూపాయల ను ఆర్థిక సహాయంగా జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో మిరియాల లక్ష్మీనారాయణ కడపల సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. బాధితులు మాట్లాడుతూ ప్రస్తుతం నాగేంద్ర ఆటో తో జీవనం కొనసాగిస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నానని, ఆటోల ఆదాయం కూడా తక్కువగా రావడం వల్ల, నలుగురు పిల్లలు యొక్క జీవనం కొరకు ఆర్థిక సహాయం అడగడం జరిగిందని తెలిపారు. తదుపరి చిలకం మధుసూదన్ రెడ్డికి నాగేంద్ర కుటుంబ సభ్యులు కృతజ్ఞతలను తెలియజేశారు.

పోలీస్ శాఖ సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి

- రక్త బంధం ట్రస్ట్ సభ్యులు

విశాలాంధ్ర-ధర్మవరం: పోలీస్ శాఖ సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని రక్త బంధము ట్రస్ట్ సభ్యులు పేర్కొన్నారు.గత నాలుగు సంవత్సరాలుగా అక్టోబర్ 21న అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా మెగా రక్త శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతున్నది. గత రెండు సంవత్సరాలు ధర్మవరం వన్ టౌన్ సిఐ సుబ్రహ్మణ్యం ముఖ్యఅతిథిగా పాల్గొని రక్తదానం చేస్తూ, మరికొందరితో రక్తదానం చేయిస్తూ పలుగురికి ఆదర్శంగా నిలిచారన్నారు. ప్రస్తుతం నంద్యాల జిల్లా నందికొట్కూరుకి బదిలీపై వెళ్తున్నారని తెలియడంతో రక్త బంధం ట్రస్టు సభ్యులు వెళ్లి సిఐ ను కలిసి సన్మానం చేయడం జరిగింది అన్నారు. అన్నారు.భవిష్యత్తులో మరింత ఉన్నత పదవులు పొందాలని వారు తెలిపారు.సిఐ సుబ్రహ్మణ్యం రక్త బంధం ట్రస్ట్ సభ్యులతో మాట్లాడుతూ రజిని హెల్పింగ్ హాండ్స్, చారిటబుల్ ట్రస్ట్ , రక్త బంధం ట్రస్టు సేవా కార్యక్రమాలు చాలా బాగా చేయడం జరుగు తున్నదని అన్నారు. భవిష్యత్తులో ప్రతి కష్ట, నష్టంలోను మా వంతుగా సహాయ సహకారం ఉంటుందని తెలిపారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, ఆదివారం 11, ఆగస్టు 2024

నిరుపేద దళిత విద్యార్థుల భవిష్యత్తు కోసం జైలుకు వెళ్లడానికైనా సిద్ధం...!

ఏపీఎం ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జెన్నే చిరంజీవి

విశాలాంధ్ర–అనంతపురం అర్బన్ : ఉమ్మడి అనంతపురం జిల్లాలో అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఐదో తరగతి, ఇంటర్మీడియట్ అడ్మిషన్ల ప్రక్రియలో జరిగిన అవకతవకలను,అక్రమాలను, మెరిట్ ఉన్న విద్యార్థులకు అడ్మిషన్లు ఇవ్వకుండా విద్యార్థులు భవిష్యత్తును నాశనం చేస్తున్నారని ఆంధ్రప్రదేశ్ మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు జెన్నె చిరంజీవి పేర్కొన్నారు. శనివారం. అయన స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో విలేకరుల తో మాట్లాడుతూ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 9.8.2024 తేదీన డి.సి.ఓ ఆఫీస్ ముందు ప్రజా, దళిత విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో డి.సి.ఓ అవినీతిపైన, అడ్మిషన్లు ప్రక్రియలో తప్పులు,అవకతవకలు పైన సమగ్ర విచారణ చేపట్టమని ధర్నా చేసారన్నారు . అందుకు డి.సి.ఓ కౌంటర్ గా ఒక పత్రిక ప్రకటన ఇస్తూ, అడ్మిషన్లు పారదర్శకంగా జరిగాయని ఎలాంటి పొరపాట్లు,తప్పులు జరగలేదని కొందరు విద్యార్థి సంఘాలు కావాలనే ఇష్యూ చేస్తున్నారని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటానని విద్యార్థి సంఘాలను బెదిరిస్తూ ప్రకటన ఇవ్వడం సరికాదన్నారు . ప్రభుత్వ అధికారులు తప్పు, అన్యాయం చేస్తే 100 సార్లు అయినా ప్రశ్నిస్తామని, నిలదీస్తామని ఇది రాజ్యాంగం మాకు ఇచ్చిన హక్కుఅన్నారు . డిసిఓ కు ధైర్యం ఉంటే,చేతనైతే ఎంక్వయిరీ వేయించుకొని మీ చిత్తశుద్ధినీ, నిజాయితీని,మీ పారదర్శకతను, నిరూపించుకోవాలన్నారు. అర్హత కలిగిన నీరు పేద విద్యార్థులకు అన్యాయం చేస్తే ఉద్యమిస్తామే తప్ప... కేసులకు భయపడేది లేదని, జైలుకైనా వెళ్తామని తెలిపారు... కార్యక్రమంలో ఏపీ ఎమ్మార్పీఎస్ రాయలసీమ జిల్లాల అధ్యక్షులు మీనుగ రామాంజనేయులు, జిల్లా ప్రధాన కార్యదర్శి బాలా నాగేంద్ర, యువసేన జిల్లా ప్రధాన కార్యదర్శి రాళ్లపల్లి చంద్రశేఖర్, రాప్తాడు నియోజకవర్గం అధ్యక్షులు తుముచర్ల సాకే నరసింహులు, నార్పల అధ్యక్షులు శివ, సూరి, భోజరాజు, రాము తదితరులు పాల్గొన్నారు.

జయకృష్ణ ప్రతిభకు మండల ప్రజల అభినందనలు

విశాలాంధ్ర–యాడికి: పట్టణం శ్రీలక్ష్మీ చెన్నకేశవస్వామి గుడి వెనకనున్న పూజారి తిరు పతయ్య చేనేత మగ్గం నేస్తు తన రెండవ కుమారుడు పూజారి జయకృష్ణను ఒకటవ తరగతి నుండి పదో తరగతి వరకు యాడికి ప్రభుత్వ స్కూల్లో చదివిస్తూ 2012-2013 బ్యాచ్ జడ్పీహెచ్ స్కూల్లో పదవ తరగతి పరీక్షల్లో మండలం ద్వితీయ స్థానం సాధించాడు, తర్వాత ఆర్జిటి లో సీటు రావడంతో ఇంటర్,డిగ్రీ పూర్తి చేసుకొని అనంతపురంలోని శ్రీధర్స్ బ్యాంకు కోచింగ్ సెంటర్, మరియు నంద్యాలలోని శ్రీ గురు రాఘవేంద్ర బ్యాంకింగ్ కోచింగ్ సెంటర్లలో కోచింగ్ తీసుకొని వివిధ బ్యాంకుల్లో 5 ఉద్యోగాలు సాధించాడు 2022 సంవత్సరంలో(1). సౌత్ ఇండియన్ బ్యాంక్ హైదరాబాదులో,(2). 2024 సంవత్సరంలో కర్ణాటక గ్రామీణ బ్యాంకు కర్ణాటకలో,(3).కెనరా బ్యాంకు కర్ణాటకలో,(4).%వాదీ×% బ్యాంకులో కర్ణాటకలో మరియు ప్రస్తుతం (5).రిజర్వు బ్యాంకు అఫ్ ఇండియలో అసిస్టెంట్ ఉద్యోగం సాధించిన పూజారి జయకృష్ణకు కుటుంబానికి %శ్రీ% చేనేత కార్మిక సంఘం యాడికి తరుపున అభినందనలు తెలియచేశారు

మైనార్టీ సంక్షేమ హాస్టల్‌ను ప్రారంభించాలి..ప్రభుత్వ ఉర్దూజూనియర్ కళాశాల ప్రారంభించాలి

గుంతకల్లులో రూ.2 కోట్లతో నిర్మించిన భవనం నిరుపయోగం.. ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓతురు పరమేష్

విశాలాంధ్ర–గుత్తి (గుంతకల్): స్థానిక గుంతకల్లు పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో మైనార్టీ సంక్షేమ హాస్టల్ భవనం, ఉర్దూ పాఠశాల కళాశాల భవనాలను ఎస్ఎఫ్ఐ నాయకులు పరిశీలన చేసి ధర్నా నిర్వహించారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓతురు పరమేష్ ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి వెంకటేష్ మాట్లాడుతూ గుంతకల్ పట్టణంలో 2014 సంవత్సరంలో మైనారిటీ ఉర్దూఅజ్మన్ పాఠ శాల అగ్ని ప్రమాదానికి గురైంది. ఈ నేపథ్యంలో గుంతకల్లు పట్టణంలో మైనారిటీ విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని 2015 సంవత్సరంలో టిడిపి ప్రభుత్వం ఎంఎస్ డిపి నిధులతో దా దాపుగా రెండు కోట్ల రూపాయలు ఖర్చు చేసి రెండు ఎకరాల 50 సెంట్లు స్థలంలో పాఠశాల భవనం, మైనారిటీ సంక్షేమ హాస్టల్ భవనం నిర్మించారు.భవనం ప్రారంభం గతంలో ఉన్న టిడిపి మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్ మాజీ పౌరసరఫా మంత్రి వర్యులు పరిటాల సునీత ప్రారంభించారు. నూతన భవనం లో ఉర్దూ పాఠశాల జూనియర్ కళాశాల సంక్షేమ హాస్టల్లో విద్యార్థులుకు ఉండడానికి అవకాశం కల్పించలేదు 2015 సంవత్సరం నుంచి ఇప్పటివరకు దాదాపుగా 9 సంవత్సరాలు భవనం ఉపయోగం లో లేకుండా ఉండటం వలన భవనంలో ఉన్నటువంటి విలువైన వస్తువులు దొంగల దొంగలించడం అక్కడ పిచ్చి మొక్కలు కంపచెట్లు పెరిగిపోవడం ముఖ్యంగా మద్యపానం సేవించే, అసాంఘిక కార్యక్రమాలు అడ్డగోలుగా మారిపోవడం వలన ప్రభుత్వం విద్యార్థుల దృష్టిలో ఉంచుకొని నిర్మించిన భవనం ఉపయోగంలో లేకుండా ఉండిపోవడం చాలా దౌర్భాగ్యం ప్రభుత్వం, స్థానిక అధికారులు స్పందించి ప్రస్తుతం విద్యార్థుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని మైనారిటీ సంక్షేమ హాస్టల్, ఉర్దూ పాఠశాల జూనియర్ కళాశాల ప్రారంభించాలిని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుంది లేనిపక్షంలో గుంతకల్లు పట్టణంలో విద్యార్థులను తల్లిదండ్రులను కలుపుకొని భవిష్యత్తు కర్తవ్యం ప్రకటించి ఉద్యమాలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు శివ, చందు,మణికంఠ, కేశవ్,కార్తీక్,ప్రసాద్,సాయి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా వీరభద్రుడి రథోత్సవం

విశాలాంధ్ర–ఉరవకొండ: అనంతపురం జిల్లాలో శైవక్షేత్రంగా ప్రసిద్ధిగాంచిన విడపనకల్లు మండలం ఉండబండలో వెలసిన శ్రీభద్రకాళి సమేత వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం వీరభద్రస్వామి కల్యాణోత్సవం అనంతరం రథోత్సవం వైభవంగా జరిగింది. కల్యాణోత్సవం సందర్భంగా తెల్లవారుజాము నుండే మూలవిరాట్‌లను ప్రత్యేక ఆభరణలతో అలంకరించారు. అభిషేకము, అర్చనలు, అలంకరణ, హెూమాలు నిర్వహించారు. ప్రత్యేక అలంకరణలో అమ్మవారు దేదీప్యమానంగా వెలుగొందారు. కల్యాణోత్సవం ఉభయ దాతలు పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం ఆలయ మండపంలో శ్రీభద్రకాళి సమేత వీరభద్రస్వామి వారి కల్యాణాన్ని వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య కమణీయంగా జరిపారు. సాయంత్రం స్వామి వారి రథోత్సవం వైభవంగా జరిగింది.తదుపరి హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో రమేష్ బాబు, ఉత్సవ కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు.

వైభవంగా శ్రీవారి పల్లకి ఉత్సవం

విశాలాంధ్ర–ఉరవకొండ: ఉరవకొండ మండలం పెన్నా హెూబిలం లక్ష్మీనర సింహ స్వామి ఆలయంలో శ్రీవారి పల్లకి ఉత్సవం కార్యక్రమం శనివారం సా యంత్రం వైభవంగా జరిగింది. శ్రీదేవి, భూదేవి సమేత నరసింహస్వామి ఉత్సవ మూర్తులను ప్రత్యేకంగా అలంకరించి శోభయమానంగా తీర్చిదిద్దిన పల్లకిలో కొలవ దీర్చి ఆలయము చుట్టూ ప్రదక్షణ నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో విజయ్ కుమార్, అర్చకులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆంజనేయస్వామి ప్రత్యేక పూజలో గుండమల

విశాలాంధ్ర–గుడిబండ: గుడిబండ మండల పరిధిలోని తిమ్మలాపురంలో శ్రావణ శనివారం సందర్భంగా ఆంజస్వామికి నిర్వహించిన ఆకుపూజ, అన్నదానం కార్య క్రమంలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదనంతరం గ్రామంలోని సమస్యలపై గ్రామస్తులతో చర్చించారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరిందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి క్రిష్టప్ప, మాజీ సర్పంచ్ జయప్ప, క్లస్టర్ ఇంచార్జీలు భీమరాజు, లక్ష్మీనరసప్ప, బల్లేకట్ట ఈరన్న, షబ్బీర్, రాజేంద్ర, షణ్ముఖ, అంగడి జయన్న, నరసింహరాజు, హనుమంతు, డీలర్ అశ్వత్తప్ప, శివన్న తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

దళిత కాలనీని సందర్శించిన గుండుమల తిప్పేస్వామి

మండలం పరిధిలోని తిమ్మాలాపురంశ్రావణమాసం కావడంతో ఆంజనేయ స్వామికి గ్రామస్తులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం దళిత కాలనీ లోని మారమ్మ దేవాలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు వారి దృష్టికి ఇప్పటీవరకు దళితవాడలో నెలకొన్న రోడ్డు సమస్యను, అలాగే మారమ్మ దేవాలయానికి కమ్యూనిటీ భవనాన్ని మంజూరు చేయాలని కోరారు. ఈ క్రమంలో వారు స్పందిస్తూ త్వరతగితిన సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మాజీ ఎంపీటీసీ క్రిష్టప్ప, అంగడి జయన్న, భీమరాజు, జింకే కదరప్ప, నరసింహారాజు,హనుమంతు, గోవింద, హనుమంతరాయప్ప తదితరులు పాల్గొన్నారు.

యదేచ్ఛగా అక్రమ రవాణ..?

విశాలాంధ్ర–చిలమత్తూర్ రూరల్: మండల పరిధిలోని కొడికొండ చెక్ పోస్ట్ జాతీయ రహదారిలో అక్రమ రవాణా జరగకుండా ఏపీ పోలీస్ కొడికొండ చెక్పోస్టు సరిహద్దులో పోలీస్ చెక్ పోస్ట్ ఏర్పాటు చేసింది. అక్రమ రవాణా అదుపు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఒక సీఐ, ఇద్దరు ఎస్సైలు, పదిమంది కానిస్టేబుళ్లను నియమించింది. అయితే 24 గంటలు విధులు నిర్వహిస్తూ అక్రమ రవాణా నివారించాల్సిన నిఘా సిబ్బంది టెంటు కే పరిమితమైనట్లు మండల ప్రజలు బహిరంగ ఆరోపణలు చేస్తున్నారు. జాతీయ రహదారిలో వాహనాలు తనిఖీ చేయకపోవడంతో ఇదే అదునుగా అక్రమార్కులు తమ అక్రమ రవాణాను సులభతరముగా ఆంధ్ర సరిహద్దు దాటేస్తున్నారు. ఏపీ పోలీస్ ఉన్నతాధికారులు లక్ష్యం ఒక్కటైతే ఇక్కడ మరొకటిలా జరిగిపోతున్నది. వీరి పనితీరును దృష్టిలో పెట్టుకొని వాహనదారులు ఇష్టారాజ్యముగా ఎర్రచందనం, గుట్కా, గంజాయి, కోకై న్ లాంటి ఇతర మాదకద్రవ్యాలు, అక్రమ మద్యం రవాణా జరుగుతుందనే విమర్శలు వినిపిస్తున్నాయి. అంతేకాక నిఘా నిద్రమత్తులో ఉండడంతో మండలంలోని ప్రతి గ్రామంలో ఎక్కడ చూసినా కర్ణాటక మద్యం విక్రయాలు విపరీతంగా జరుగుతున్నాయి. పోలీస్ నిర్లక్ష్యంతోనే ఈ అక్రమ వ్యవహారాలు నడుస్తున్నట్లు ఆరోపణల వ్యక్తం అవుతున్నాయి. చెక్ పోస్ట్ లో విధులు నిర్వహిస్తున్న పోలీసులు ఏదో ఒక సమయంలో తనిఖీలు నిర్వహించి ఉన్నతాధికారులకు ఫోటోలు, వీడియోలకు ఫోజులిచ్చి వాటిని ఉన్నతాధికారులకు సెండ్ చేసి మ..మ అని పించుకుంటున్నట్లు సమాచారం. కావున ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అక్రమ రవాణా కు అడ్డుకట్ట చేయాల్సి ఉంది. కొడికొండ చెక్ పోస్ట్ లో నిఘా, నిద్ర పోకుండా చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని మండల ప్రజలు కోరుతున్నారు.

ఘనంగా రావుడీ ఆంజనేయ స్వామికి ఉత్సవాలు

విశాలాంధ్ర–అగళి : మండల పరిధిలోని రావుడీ ఆంజనేయస్వామి ఉత్సవాలను శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏటా శ్రావణమాసంలో రావుడీ ఆంజనేయ స్వామి ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఇందులో భాగంగా రావుడి, కదిరేపల్లి, కొమరేపల్లి, మధుడి, మధుడి ఎస్సీ కాలనీ, కరిదాసనపల్లి తదితర చుట్టుపక్కల గ్రామస్తులందరూ కలిసి ఈ ఉత్సవ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. శుక్రవారం స్వామి వారి ఆలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన సముదాయ భవన ప్రారంభోత్సవం నిర్వహించారు. శనివారం మహిళలు ఉపవాస దీక్షతో బియ్యం పిండితో చేసిన జ్యోతుల జ్యోతులను అర్పించారు. ఈ ఉత్సవ కార్యక్రమానికి నియోజకవర్గ ఇన్చార్జ్ గుండుమల తిప్పేస్వామి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, జెడ్పిటిసి ఉమేష్ కన్వీనర్ కుమార్ స్వామి, మాజీ సింగల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్, మాజీ సర్పంచ్ శివకుమార్, మండల ప్రధాన కార్యదర్శి జయన్న, మాజీ ఎంపీపీ నరసింహప్ప, జిల్లా వాల్మీకి ఉపాధ్యక్షులు కోడి పల్లి రమేష్, సర్వేయర్ హనుమంతరాయప్ప, ప్రజా ప్రతినిధులు అందరూ పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ ఉత్సవ కార్యక్రమానికి ఎక్కువ సంఖ్యలో భక్తులు హాజరయ్యారు.

హనుమాన్ దర్శనానికి ప్రత్యేక ఆర్టీసీ బస్సులు ఏర్పాటు

విశాలాంధ్ర–పెనుకొండ: పెనుకొండ ఆర్టీసీ డిపో వారు శనివారం ప్రకటన విడుదల చేశారు. శ్రావణమాసం సందర్భంగా పెనుకొండ ఆర్టిసి డిపో నుండి భక్తుల సౌకర్యార్థం హనుమాన్ దర్శన్ పేరుతో ఒకేరోజులో కసాపురం, మురడి, నేమకల్లు ఆంజనేయ స్వాములను దర్శించుకోవడానికి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ తెలిపారు. హనుమాన్ దర్శనానికి పేనుకొండ ఆర్టీసీ బస్టాండ్ నుంచి ఆగస్టు 10, 13, 17, 20, 24, 27, 31వ తేదీలలో బస్సును ఏర్పాటు చేశామని, మరిన్ని వివరాలకు ఆర్టీసీ డిపో మేనేజర్ కు సంప్రదించాలని, కోరుతూ వారి మొబైల్ నెంబర్ను విడుదల చేశారు. 9908934955 డిపో ట్రాఫిక్ ఇంచార్జ్ అందుబాటులో ఉంటారని, మరిన్ని వివరాలు తెలుసుకోవచ్చని వారు తెలిపారు.

వైసీపీ కార్యకర్తలకు అండగా ఉంటా ఈరలక్కప్ప

విశాలాంధ్ర–గుడిబండ: గుడిబండ మండలం గుణే మోరుబాగల్ గ్రామ వైఎస్సార్సీపీ కార్యకర్త వాలంటీర్ గా విధులు నిర్వహించిన నాగరాజు అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మడకశిర వైసిపి నియోజకవర్గ ఇన్చార్జ్ ఈరలక్కప్ప మృతుని స్వగ్రామం చేరుకొని నివాళులర్పించారు. భార్య, కుమారులను, అలాగే కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ క్రమంలో మోరబాగల్ పంచాయతీ సర్పంచ్ తిప్పేస్వామి, మాజీ సర్పంచ్ నాగరాజు గుప్తా , స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు ప్రదీప్, కరియప్ప తదితరులు పాల్గొన్నారు.

పెద్దపేట సంజీవరాయ స్వామికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర–యాడికి: శ్రావణ మాస మొదటి శనివారం శుక్ల షష్ఠి పురస్కరించుకొని పెద్దపేట సంజీవరాయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం స్వామివారికి అభిషేకం అర్చనలు నిర్వహించి ప్రత్యేక అలంకరణ చేశారు. సంజీవరాయ స్వామికి శ్రావణ మాస శనివారం సందర్భంగా ప్రత్యేక ఆకు పూజలు నిర్వహించారు.అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అంద జేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు రుద్రమ నాయుడు, గ్రామస్తులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

శ్రావణ మొదటి శనివారం సందర్భంగా అన్నదానం

విశాలాంధ్ర–ముదిగుబ్బ: శ్రావణ మాసం సందర్భంగా మలకవేమ ల క్రాస్‌కు చెందిన బండి మల్లి కార్జున కుటుంబసభ్యులు సానే వారిపల్లి గ్రామంలో వెలసిన ఆంజనేయస్వామి గుడిలో అన్నదాన కార్యక్రమం నిర్వహిం చారు. చుట్టుప్రక్కల గ్రామాల భక్తులు మరియు ప్రజలు పెద్ద ఎత్తున ఆంజనేయస్వామి ని భక్తి శ్రద్దలతో దర్శించుకున్నారు.

రేషన్ షాపును ప్రారంభించిన టిడిపి నాయకులు

విశాలాంధ్ర–పుట్టపర్తి : పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డు సాయి నగర్‌లో ఎఫ్.పి.షాప్ నంబర్–3వ చౌకధాన్యపు దుకాణాన్ని (రేషన్ షాపును) ప్రారంభించారు. శనివారం మాజీ ఎంపీటీసీ జింక గంగాద్రి, స్టోర్ డీలర్ వనిత ఆధ్వర్యంలో కడియాల రాము, రామారావులు పూజలు నిర్వ హించి ,రేషన్ షాప్ ను ప్రారంభించి లబ్ధిదారులకు బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులు గా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కడియాల రామ్మోహన్, పుట్టపర్తి రామ్ లక్ష్మణులు, బీడుపల్లి మాజీ ఎంపీటీసీ గంగాధర్, కరణం సర్వేశ్వరరావు, తదితర ముఖ్య నాయకులు హాజరయ్యారు. ఈ సంద ర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రతిపేదవాడు కడుపు నిండా అన్నం తినా లన్న ఉద్దేశంతో ఎన్టీ రామారావు ఏర్పాటు చేశారన్నారు. గత ప్రభుత్వం ఇంటి వద్దకే సరుకుల పంపిణీ అని చెప్పి దోచుకున్నారన్నారు. కూటమి ప్రభుత్వం పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ ,చిన్నపల్లి హై స్కూల్ కమిటీ చైర్మన్ ఓబులేసు , స్టోర్ డీలర్ జింకప్పగారి వనిత ,నాయకులు సాయి ప్రసాద్, రాజశేఖర్ , సంజీవ్, చిన్నభయ్యా, బుడ్డన్నగారి రంగప్ప, కరెంట్ వెంకటేష్, సి.గంగాద్రి, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

విశాలాంధ్ర–కూడేరు: మండల పరిధిలోని కరుట్లపల్లి గ్రామానికి చెందిన నిరుపేద కూలీలు గత జూలై నెల 29వ తేదీ జల్లిపల్లి గ్రామానికి ద్రాక్ష చెట్లు కటింగ్ చేయడానికి కూలీలు బయలుదేరి వెళ్లడం జరిగినది, జల్లిపల్లి టోల్గేట్ సమీపంలో జరిగినటువంటి ఆటో ప్రమాదంలో కరుట్లపల్లి గ్రామానికి చెందిన, కూలీ కరట్లపల్లి గ్రామానికి చెందిన పవన్‌కుమార్‌కు తలకు తీవ్రంగా గాయపడడంతో మెరుగైన చికిత్స కోసం కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రి యందు చికిత్స పొందుతూ శుక్రవారం ఆగస్టు 9న కరుట్లపల్లి గ్రామానికి చెందిన యువకుడు వన్నూరు స్వామి మరణించినట్లు సమీప బంధువులు తెలియజేశారు, మిగతా ఇద్దరు కూలీలు చికిత్స పొందుత పొందుతున్నట్లు సమాచారం.ఈ కూలీల కుటుంబాలను ప్రభుత్వ అధికారులు ప్రజా ప్రతినిధులు ఆదుకోవాలని కరట్లపల్లి ఎస్సీ కాలనీ వాసులు పలువురు కోరుతున్నారు, కూడేరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

శ్రావణ మొదటి శనివారం సందర్భంగా అన్నదానం

విశాలాంధ్ర–ముదిగుబ్బ: శ్రావణమాసం సందర్భంగా మలకవేమలక్రాస్‌కు చెందిన బండి మల్లికార్జున కుటుంబసభ్యులు సానేవారిపల్లి గ్రామంలో వెల సిన ఆంజనేయస్వామి గుడిలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. చుట్టు ప్రక్కల గ్రామాల భక్తులు మరియు ప్రజలు పెద్ద ఎత్తున ఆంజనేయస్వామి ని భక్తి శ్రద్దలతో దర్శించుకున్నారు.